క్లుప్తంగా

భారతి సిమెంట్ ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్ల పంపిణీ



చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన రాములోరి కల్యాణానికి తరలివచ్చిన భక్తులకు భారతి సిమెంట్ ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏటా శ్రీరామనవమి పురస్కరించుకొని రెండు రోజుల పాటు సిర్సనగండ్లలో భక్తులకు తాగునీరు అందిస్తామని సేల్స్ మేనేజర్ సతీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ భరత్‌కుమార్, భారతి సిమెంట్ డీలర్ కరుణాకర్ రెడ్డి, టెక్నీషియన్స్ శ్రీకాంత్, నితిన్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఆదివారం వరికుప్పల పుల్లయ్య రూ.21 వేలు, చెల్లమల రోషయ్యగౌడ్ రూ.10 వేలను విరాళంగా అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, మాజీ ఉపసర్పంచ్ సైదయ్య, నాయకులు యాదయ్య, వెంకటయ్య, మల్లికార్జున్, కృష్ణయ్య, శేఖర్, దొడ్డటి సత్యనారాయణ, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

9న పశువుల సంత వేలం

తెలకపల్లి: మండల కేంద్రంలోని పశువుల సంతను ఈ నెల 9న వేలంపాట నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఈఓ భాస్కర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మూడు పర్యాయాలు వేలం పాట నిర్వహించగా అనుకున్న స్థాయిలో వేలపాట పాడకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు నాల్గోసారి వేలం పాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ పంచాయతీ అధికారిని సంప్రదించాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలు

బిజినేపల్లి: విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ వ్యవసాయం పొలం వద్ద మోటార్ ఆఫ్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన స్థానిక రైతులు బాధితుడిని చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

పిడుగుపాటుకు గేదె మృతి

వంగూరు: పిడుగుపాటుకు గేదె మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రైతు ఈరటి లక్ష్మయ్యకు సంబంధించిన గేదెను వ్యవసాయ పొలంలో కట్టేసి ఉంచాడు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు గేదెపై పిడుగుపడింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

గ్రూప్స్ -1 ర్యాంకర్‌కు సన్మానం



నాగర్‌కర్నూల్ రూరల్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ -1 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు చెందిన పూన మల్లేష్ 41 ర్యాంకు సాధించాడు. దీంతో ఆదివారం స్వర్ణకారులు మల్లేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు నాగరాజు, కార్యదర్శి కొండూరు రవీంద్ర, నిడనూరి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జ్యోతిర్మయి దీపోత్సవం

కందనూలు: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురంలో సోమవారం వంద గృహాలలో ఇంటింట సత్యసాయి జ్యోతిర్మయి దీపోత్సవ నిర్వహిస్తున్నట్లు ఆదివారం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సామూహిక భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



లింగాలలో..



ఊర్కొండపేటలో..



అచ్చంపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో



తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో..

వైభవంగా రాములోరి కల్యాణం



అచ్చంపేట భ్రమరాంబదేవాలయంలో...

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చారు.

■ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతా రామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతులు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు. బీజేపీ అధికార ప్రతినిధి దిలీపాచారి ఆధ్వర్యంలో భక్తులకు లడ్డు ప్రసాద పంపిణీ, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదానం, వాసవీ క్లబ్, శిశుమందిర్ పాఠశాల, పలు యువజన సంఘాలు స్వచ్ఛందంగా మజ్జిగ, నీరు, శనగలు, పానకం అందజేశారు. శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు సీతారాముల, లక్ష్మణుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

■ అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, ఉప్పునుంతల, వంగూరు, చారకొండ, పదర మండలాల్లోని వివిధ దేవాలయాల్లో పచ్చని పందిళ్లు ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణతంతు నిర్వహించారు. అచ్చంపేట భ్రమరాంబ దేవాలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయం, మారుతినగర్ ఆంజనేయస్వామి ఆలయాల్లో జైశ్రీరామ్ నినాదాలు చేశారు.

■ కొల్లాపూర్ కుడికిల్లలో స్వామి వారి కల్యాణం నిర్వహించి రథోత్సవం వైభవంగా కొనసాగింది. అదేవిధంగా ఎన్మన్‌బెట్ల, ఎల్లూరు, తదితర గ్రామాల్లో శ్రీరాముడి నామస్మరణ మార్మోగింది.

■ ఊర్కొండ మండలం మాదారం, రాంరెడ్డి పల్లి, రాచలపల్లి, ముచర్ల పల్లి, రేవల్లి, జగబోయిన్ పల్లి, జకినాలపల్లి, నర్సంపల్లి, బొమ్మ రాశి పల్లి గ్రామాల్లో రామనామస్మరణతో మార్మోగింది. ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం



తెలకపల్లి మండలం గౌరెడ్డిపల్లిలో..

లో సీతారాముల కల్యాణోత్సవానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. సాయంత్రం శోభాయాత్ర పురవీధుల గుండా కొనసాగింది.

■ తాడూరు మండల కేంద్రంతోపాటు గుట్టలపల్లి, ఐతోలు, సిర్సవాడ, పాపగల్, యత్నతాపూర్, ఇంద్రకల్ లో భక్తులు పాల్గొన్నారు.

■ తెలకపల్లి మండల కేంద్రంతోపాటు కారువంగ, గడ్డంపల్లి, రాముకొండ, తదితర గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

■ తిమ్మాజిపేట మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లి, బావాజిపల్లి, చేగుంట, నేరళ్లపల్లి, మారేపల్లి, అప్పాజిపల్లి, మరికల్, కోడుపర్తి, ఇప్పలపల్లి తదితర గ్రామాల్లో మండపాలను సుందరంగా అలంకరించారు.

■ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంతోపాటు పెద్దకార్పములు, దేవనితిర్మాలాపూర్, పెరుమాండ్లపల్లి, కల్వకోలు, సాతాపూర్, గంట్రావుపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి కొనసాగాయి. పెరుమాండ్లపల్లిలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు.

■ పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట, పెంట్లవెల్లి, జటప్రోల్, గోపులాపురం గ్రామాలలో ఆదివారం ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. స్వామివారి శోభాయాత్ర ఆకట్టుకుంది.



నాగర్‌కర్నూల్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దంపతులు

■ వెల్దండ మండల కేంద్రంతో రాచూర్, చొక్కన్న పల్లి, చెదురుపల్లి, బొల్లంపల్లి, పెద్దాపూర్, కుప్పగండ్ల తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. చొక్కన్నపల్లిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

■ వంగూరు కొండారెడ్డిపల్లిలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, ముఖ్యమంత్రి సోదరులు కొండల్‌రెడ్డి, కృష్ణారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

■ కల్వకుర్తి పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంతోపాటు, పంజుగుల, తాండ్ర, మార్చాలా, తోటపల్లి, రఘుపతి పేట, గుండూరు తదితర గ్రామాలలో సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. టపాసులు కాలుస్తూ ఊరేగించారు.

■ ఉప్పునుంతల మండలంలోని కేదారేశ్వరాలయం, కంసానిపల్లి శ్రీరామ గట్టుపై, మామిళ్లపల్లి, వెల్టూరు, తిప్పాపూర్, అయ్యవారిపల్లి, పెనిమిళ్ల, ఉప్పరిపల్లి తదితర ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉప్పునుంతలలో కోలాటం పోటీలు ఏర్పాటు చేశారు.

■ దోమలపెంట, ఈగలపెంటలోని టీజీ జెన్‌కో కాలనీలో ఉన్న సాయిబాబా మందిరం భక్తుల సందడి నెలకొంది. రాములోరి కల్యాణోత్సవానికి తరలివచ్చారు. భూగర్భ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి, ఎస్‌ఈ(సివిల్)రవీంద్రకుమార్, డీఈ శ్రీనివాసరెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

■ బల్మూర్ మండలంలోని కొండనాగుల, బల్మూర్, తుమ్మెన్‌పేట, గోదల్, రాంనగర్, రామాజిపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు.

■ కోడేరు మండల కేంద్రంతో పాటు ఎత్తం జనుంపల్లి, తీగలపల్లి, మైలారం, నర్సాయిపల్లి, రాజాపూర్, తదితర గ్రామాల్లో శ్రీరామ నవమి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. రాజాపూర్‌లో సైబరాబాద్ నార్కొటిక్స్‌బ్యూరో డీఎస్పీ చీమర్ల వసంత హరిచంద్రరెడ్డి, హైకోర్టు న్యాయవాది చెరుకుపల్లి రాధా సాయిరెడ్డి పాల్గొని ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం ఇచ్చారు.

■ లింగాల మండల కేంద్రంలోని కోదండరామాలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణ వేదికను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

■ చారకొండ మండలం సిర్సనగండ్ల సీతరామచంద్రాస్వామిని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దర్శించుకొన్నారు.

■ బిజినేపల్లి మండల కేంద్రంతో పాటు గంగారం, పాలెం, వట్టెం, వెల్గొండ, బిజినేపల్లి, మంగనూర్, లట్టుపల్లి గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సీతారాముల కల్యాణాన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా నిర్వహించారు.



బల్మూర్‌లో పల్లకీ సేవ..



కోడేరు మండలం రాజాపూర్‌లో



వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో



ఈగలపెంటలో హోమంలో పాల్గొన్న అధికారులు



వెల్దండ మండలం చొక్కన్నపల్లిలో కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో



కల్వకుర్తిలో తాళిని చూపుతున్న పండితుడు



పెద్దకొత్తపల్లిలో మండలం పెరుమాండ్లపల్లిలో హాజరైన మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి



పెంట్లవెల్లి మండలం మంచాలకట్టలో..



తాడూరులో..

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



కల్వకుర్తిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంపై ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బాబీదేవ్ జెండాను ఎగురవేశారు. అనంతరం మిల్క్ సెంటర్, తిలక్ నగర్ కమాన్, ఇందిరానగర్ తోపాటు మండలంలోని గుండూరు, వెంకటాపూర్ గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ సందు రమేష్ జెండాను ఎగురవేశారు. అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదుట బీజేపీ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్‌గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు. ఊర్కొడలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్, బల్మూరు మండలం సీతారాంపూర్‌లో మండల అధ్యక్షులు పెద్దయ్య, పెంట్లవెల్లి, మాధవస్వామినగర్, గోపులాపూర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్ర, వెల్దండలో మండల అధ్యక్షులు యాదగిరిలు పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఊర్కొండలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, వెల్దండ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెల్దండలో జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మహనీయులను మరువొద్దు



నాగర్‌కర్నూల్ రూరల్: మహనీయుల జీవిత చరిత్రలు మరువొద్దని స్వేరోస్ నాయకుడు గుడిపల్లి రవి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రావు భవనంలో తలకొండపల్లిలో 13న భీమ్ దీక్షల ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. శివశంకర్, కార్యదర్శి ధర్మరాజు, రాము, కాశీ, రామస్వామి, రామకృష్ణ, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట కేక్ కట్ చేశారు. టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కేక్, స్వీట్లు పంచి పెట్టి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిరసన



నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

తెలకపల్లి: మండలంలోని రాంరెడ్డిపల్లి పాత గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రాంరెడ్డిపల్లిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా దారి సమీపంలో ఉన్న నిల్వ ఉన్న నీటిలోకి దిగి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాంరెడ్డిపల్లి పాత దారి అధ్వానంగా తయారైందని వాపోయారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని గ్రామస్తులు హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, స్వామి, పరశరాములు, ఆంజనేయులు, కురుమయ్య, ఈశ్వరయ్య, చుక్కయ్య, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

శాగాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభంలో పాల్గొన్న గ్రామస్తులు

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్లో గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ కండక్టర్ తన సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమన్నారు. గ్రామస్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు కానమోనిరాములు, తిరుపతి యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.